

ఐటెప్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ఎచ్చెర్ల, ఏప్రిల్ 14: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీలో నిర్వహిస్తున్న నాలుగేళ్ల సమీకృత ఉపాధ్యాయ కోర్సు (ఐటెప్)లో ప్రవేశానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.సుజాత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సులో ప్రవేశానికి జాతీయ స్థాయిలో 178 కేంద్రాల్లో ఆన్‌లైన్‌లో ప్రవేశ పరీక్ష ఈ ఏడాది జూన్ 12వ తేదీన జరుగుతుందన్నారు. ఈ నెల 30 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాల కోసం డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎన్‌టీఏ.ఏసీ.ఇన్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

నేడు జిల్లాకు చంద్రబాబు



- పలాసలో ప్రజాగళం సభ, రోడ్ షో..
- ఏర్పాట్లు పరిశీలించిన అచ్చెన్నాయుడు, రామ్మోహన్
- చరిత్రలో నిలిచిపోయేలా సభను నిర్వహిద్దాం
- కూటమి కార్యకర్తలకు పిలుపు



ఏర్పాట్లపై కార్యకర్తలకు సూచనలు ఇస్తున్న ఎంపీ రామ్మోహన్‌నాయుడు

పలాస, ఏప్రిల్ 14: టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోమవారం జిల్లాకు రానున్నారు. పలాసలో జరగనున్న ప్రజాగళం సభ, రోడ్ షోలో ఆయన పాల్గొననున్నారు. ఈ ఏర్పాట్లను టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పలాస అభ్యర్థి గౌతు శిరీష పరిశీలించారు. చంద్రబాబు పర్యటనకు సంబంధించి ఆదివారం మధ్యాహ్నం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో అచ్చెన్నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చరిత్రలో మిగిలిపోయే విధంగా చంద్రబాబు సభను నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. రోడ్‌షోతో పాటు ఇందిరాచౌక్ వద్ద జరిగే సభకు పలాస నియోజకవర్గంతో పాటు జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో ఎన్డీయే భాగస్వామ్య పార్టీల నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కార్యకర్తలే చర్యలు తీసుకోవాల్సి ఉందని, దీనికి సంబంధించి కమిటీలు నియమించాలని సూచించారు. సభ అనంతరం పలాస టీడీపీ కార్యాలయంలో పార్టీ నాయకులతో చంద్రబాబు సమావేశమవుతారని తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 2 గంటల వరకూ ఇక్కడే బస చేస్తారన్నారు. టీడీపీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని, ఎటువంటి ఇబ్బందులు ఉన్నా పార్టీ నాయకత్వానికి సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్నచౌదిరి, వజ్జ బాబూరావు, లొడగల కామేశ్వరరావుయాదవ్, గాలి కృష్ణారావు, గురిటి సూర్యనారాయణ, టంకాల రవిశంకర్‌గుప్తా, దువ్వాడ హేమబాబుచౌదిరి, బడ్డ నాగరాజు, సప్ప నవీన్, మల్లా శ్రీనివాస్, వసంతస్వామి, సూరాడ మోహనరావు, జనసేన, బీజేపీ నాయకులు దుర్గారావు, కొర్రాయి బాలకృష్ణయాదవ్, రామానందస్వామి, వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

విజయవంతం చేయండి: ఎంపీ

చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయాలని ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు పిలుపునిచ్చారు. పలాస అభ్యర్థి గౌతు శిరీషతో కలసి ఇందిరాచౌక్, హెలీకాప్టర్ ల్యాండ్ జరిగే ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని ఆదివారం సాయంత్రం ఆయన పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కువమంది హాజరయ్యే అవకాశం ఉండడంతో పార్కింగ్ స్థలాలు కేటాయించాలని సూచించారు.

టీడీపీలో చేరిన ఇద్దరు వలంటీర్లు

సంతబొమ్మాళి: మండలంలోని దండుగోపాలపురం పంచాయతీకి చెందిన గ్రామ వలంటీర్లు బోకర మధు, వడ్డితాండ్ర నారాయణ తెలుగుదేశం పార్టీలో చేరారు. అలాగే ఇదే పంచాయతీకి చెందిన వార్డు మెంబర్ బాలక రత్నాలమ్మతో పాటు 20 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వారిని ఆహ్వానించారు.

ఇదీ షెడ్యూల్..

(ఆంధ్రజ్యోతి-శ్రీకాకుళం)

చంద్రబాబు సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరి 12.50 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి 12.55 గంటలకు విమానంలో బయల్దేరి విశాఖపట్నం 2.05 గంటలకు చేరుకుంటారు. అక్కడ నుంచి హెలికాప్టర్‌లో బయల్దేరి రాజాంలో జీఎంఆర్ ఐటీ కళాశాల ప్రాంగణంలోని హెలీప్యాడ్ వద్ద దిగుతారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో బయల్దేరి అంబేడ్కర్ విగ్రహం జంక్షన్ వద్దకు చేరుకుంటారు. మూడు గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు సభలో పాల్గొంటారు. అనంతరం 4.50 గంటలకు హెలీకాప్టర్ ఎక్కి పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని హెలీప్యాడ్ వద్ద 5.15 గంటలకు దిగుతారు. 5.30 గంటలకు పలాసలో ఇందిరా చౌక్ సెంటర్‌కు చేరుకుంటారు. రాత్రి 7.30 గంటల వరకు 'ప్రజాగళం' సభ నిర్వహించి ప్రసంగిస్తారు. అనంతరం రాత్రి పలాసలో బసచేస్తారు. మంగళవారం జిల్లా టీడీపీ యంత్రాంగంతో సమీక్ష జరిపే అవకాశముంది. మధ్యాహ్నం రెండు గంటలకు విశాఖ జిల్లాకు బయల్దేరి వెళ్తారు.



హాజరైన కూటమి నాయకులు, కార్యకర్తలు



ఆదివారం మధ్యాహ్నం జన సంచారం లేక నిర్మానుష్యంగా ఉన్న ఇచ్ఛాపురం రోడ్డు

వడగాడ్పులు

- ఎండలతో జనం ఉక్కిరిబిక్కిరి

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 14: జిల్లాలో ఎండలు దంచి కొడుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచే సూర్యుడు చుర్రుమంటున్నాడు. ఆదివారం ఎండకు తోడు వడగాడ్పులు వీయడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యారు. జన సంచారం లేక రోడ్లు నిర్మానుష్యంగా మారాయి. ఇప్పుడే ఎండలు ఇంత తీవ్రంగా ఉంటే రానున్న మే, జూన్ నెలల్లో ఎంకెంత దారుణంగా ఉంటాయోనని జనం ఆందోళన చెందుతున్నారు. ఇచ్ఛాపురంలో ఆదివారం అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఎండ వేడిమికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయం వేళ వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చిన వారంతా వెంటనే ముగించుకొని ఇంటిదారి పట్టారు. దీంతో నిత్యం రద్దీగా ఉండే పట్టణ పరిధిలోని నాలుగు కూడళ్ల రహదారి జనం లేక బోసిపోయింది. ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు పుచ్చకాయ, చెరుకు, లస్సీ, పండ్ల రసాలు, ఐస్‌క్రీమ్, తదితర శీతల పానీయాలను సేవించారు.

రాజీనామా డ్రామాలు

శ్రీకాకుళంలో వార్డు వలంటీర్ల రాజీనామాల డ్రామా నడుస్తోంది. వారితో బలవంతంగా రాజీనామా పత్రాలు రాయించుకున్న వైసీపీ నాయకులు వాటిని కార్పొరేషన్ కమిషనర్‌కు పంపించకుండా తమవద్దే అట్టిపెట్టుకున్నారు. రాజీనామా ఆమోదం పొందకుండానే వలంటీర్లను పార్టీ ప్రచారానికి వినియోగించుకుంటున్నారు. ఈ విషయం అధికారులకు తెలిసినా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు.



హౌసింగ్ బోర్డు కాలనీలో ప్రచారంలో పాల్గొన్న వలంటీర్లు..

- వైసీపీ నాయకుల వద్దే వలంటీర్ల రాజీనామా పత్రాలు
- శ్రీకాకుళం కార్పొరేషన్ కార్యాలయానికి పంపించకుండా అంటిపెట్టుకున్న వైనం
- ఆమోదం పొందకుండానే అధికార పార్టీకి ప్రచారం
- పట్టించుకోని అధికారులు

శ్రీకాకుళం క్రైం, ఏప్రిల్ 13: సార్వత్రిక ఎన్నికల కోడ్‌ను పక్కాగా అమలు చేయడంలో జిల్లా ఉన్నతాధికారులు విఫలమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. శ్రీకాకుళం కార్పొరేషన్ పరిధిలో 600 మందికి పైగా వార్డు వలంటీర్లు ఉన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు వలంటీర్లు రాజకీయ పార్టీల ప్రచారాల్లో పాల్గొనకూడదని ఈసీ ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. కానీ, శ్రీకాకుళం నియోజకవర్గంలో ఇది అమలు కావడం లేదు. మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆదేశాల మేరకు వలంటీర్లను వైసీపీ కార్యకర్తలుగా వాడుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నగర పరిధిలోని 50 డివిజన్లలో ఇటీవల వలంటీర్లతో బలవంతంగా రాజీనామా పత్రాలను వైసీపీ డివిజన్ ఇన్‌చార్జిలు తీసుకున్నారు. అయితే నేటికీ ఏ ఒక్కరి రాజీనామా పత్రం కూడా శ్రీకాకుళం కార్పొరేషన్ కార్యాలయానికి చేరలేదు. వాటిని వైసీపీ నాయకులు తమ వద్దనే ఉంచుకుని పార్టీ ప్రచార కార్యక్రమాల్లో వలంటీర్లను వినియోగించుకుంటున్నారు. వైసీపీ యువజన విభాగం నాయకుడు మెంటాడ స్వరూప్ ఇప్పటికే 70 మంది వలంటీర్లతో బలవంతంగా రాజీనామా పత్రాలు రాయించి వాటిని తన వద్ద ఉంచుకున్నారు. ఇలా చాలామంది వైసీపీ నాయకుల వద్ద వలంటీర్లకు చెందిన రాజీనామాపత్రాలు ఉన్నాయి. నగరంలోని 12వ డివిజన్ బలిజేపల్లివారి వీధిలో ఆదివారం వైసీపీ నాయకుడు మండవిల్లి రవి అధ్యక్షతన మంత్రి ధర్మాన చేపట్టిన ఎన్నికల ప్రచారంలో కొంత మంది మహిళా వలంటీర్లు పాల్గొన్నారు. అలాగే, హౌసింగ్‌బోర్డు కాలనీలో మంత్రి ధర్మాన కోడలు చేపట్టిన ప్రచారంలో కూడా వలంటీర్లు పాల్గొన్నారు. అయితే తామంతా రాజీనామా పత్రాలను వైసీపీ డివిజన్ ఇన్‌చార్జిలకు అందించామని, వారు ప్రచారానికి పిలవడంతో హాజరయ్యామని వలంటీర్లు చెబుతున్నారు. రాజీనామా ఆమోదం పొందకుండా వలంటీర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై నగరపాలక కమిషనర్ తమీమ్‌అన్సారియా వివరణ కోరగా.. సిబ్బందిని అడుగుతానని చెప్పారు.

వేటకు విరామం

- నేటి రాత్రి నుంచి సముద్రంలో చేపల వేట నిషేధం
- రెండు నెలల పాటు మత్స్యకారులు ఖాళీ
- ఎన్నికల కోడ్‌తో భృతి చెల్లింపు జరిగేనా?



రణస్థలం: పడవను ఒడ్డుకు చేరుస్తున్న మత్స్యకారులు

రణస్థలం/వజ్రపుకొత్తూరు, ఏప్రిల్ 14: సముద్రంలో మరబోట్లతో చేపల వేటకు 61 రోజుల పాటు విరామం పడనుంది. ఏటా వేసవిలో చేపల సంతానోత్పత్తి సీజన్ కావడంతో సముద్రంలో వేటను నిషేధిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా నేటి (సోమవారం) రాత్రి నుంచి జూన్ 14 వరకూ చేపల వేటను నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. దీంతో మత్స్యకారులు రెండు నెలల పాటు వేటకు దూరం కానున్నారు. వేట నిషేధ సమయంలో రూ.10 వేలను వేసవి భృతిగా అందించనున్నారు. జిల్లాలోని ఇచ్ఛాపురం మండలం డొంకూరు నుంచి రణస్థలం మండలం దోనిపేట వరకూ 193 కిలోమీటర్ల మేర తీర ప్రాంతం విస్తరించి ఉంది. మొత్తం 11 మండలాల్లో 104 మత్స్యకార గ్రామాలు ఉన్నాయి. లక్షకుపైగా జనాభా ఉన్నారు. 6,211 మంది మత్స్యకారులు వేటకు వెళ్తున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. 1,646 ఇంజన్ బోట్లు, 2,838 నాన్ ఇంజన్ బోట్లు రిజిస్టర్ అయి ఉన్నట్లు అంచనా. రిజిస్టర్ కాని బోట్లు మరికొన్ని ఉన్నాయి. రిజిస్ట్రేషన్ చేసుకున్న ఇంజన్ బోట్లలో ఆరుగురికి, నాన్ ఇంజన్ బోట్లలో ముగ్గురు మత్స్యకారులకు మాత్రమే రూ.10 వేల చొప్పున వేట నిషేధ భృతి (మత్స్యకార భరోసా) ప్రభుత్వం మంజూరు చేయనుంది. అయితే ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్నందున మత్స్యకార భృతి చెల్లింపుపై అయోమయం నెలకొంది. ఈ విషయాన్ని ఇప్పుడే నిర్ధారణ చేయలేమని అధికారులు కూడా పేర్కొంటున్నారు. కాగా, వేట నిషేధసమయంలో చాలామందికి భృతి అందడం లేదనే విమర్శలు ఉన్నాయి. నిజమైన అర్హులకు అన్యాయం జరుగుతుందని మత్స్యకారులు ఆవేదన వ్యకం చేస్తున్నారు. భృతి విషయమై వైసీపీ చోటా నాయకులు కొందరు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపిస్తున్నారు. బినామీల పేర్లను లబ్ధిదారుల జాబితాలో చేర్చి వారినుంచి కొంతమేర భృతిని అందుకుంటున్నారనే ఆరోణలు ఉన్నాయి. గతంలో మంచినీళ్లపేటలో సుమారు 200 మంది మత్స్యకారులకు భృతి అందకపోవడంతో ఆందోళనకు దిగారు. గత ఏడాది సోంపేట, వజ్రపుకొత్తూరు మండలాల్లో పథకం పక్కదారి పట్టింది. రాజకీయ ఒత్తిళ్లతో చాలామంది అనర్హులు దక్కించుకున్నారు. నాయకులు బినామీల పేరుతో లక్షలాది రూపాయలు అవినీతికి పాల్పడ్డారు. దీనిపై ఫిర్యాదులు వచ్చినా ఎటువంటి దర్యాప్తులు లేవు. ఈ ఏడాదైనా సక్రమంగా వేట నిషేధ భృతిని అందించాలని మత్స్యకారులు కోరుతున్నారు.

అంబేడ్కర్ జీవితం స్ఫూర్తిదాయకం: జేసీ నవీన్



అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న జేసీ

కలెక్టరేట్, ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ జీవితం తరతరాలకు స్ఫూర్తిదాయకమని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ పేర్కొన్నారు. ఆదివారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాబాసాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. అంబేడ్కర్ జయంతి అంటే ప్రపంచం గర్వించే రోజు అని, సత్యం, ఆత్మగౌరవం, ధైర్యం, ఆదర్శం వంటి సుగుణాలకు ప్రతిరూపం అని కొనియాడారు. వెనుకబడిన, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేడ్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శం, అనుసరణీయం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వరహాల గెడ్డపై నిర్లక్ష్యం

- అభివృద్ధికి నోచుకోని రిజర్వాయర్
- పూడిక, పిచ్చిమొక్కలతో నిండిపోయిన వైనం
- సాగునీటికి రైతులకు తప్పని ఇబ్బందులు



ఎండిపోయిన వరహాలగెడ్డ రిజర్వాయరు

పలాస రూరల్, ఏప్రిల్ 14: పలాస, మెళియాపుట్టి మండలాల్లోని సుమారు 2,500 ఎకరాల ఆయకట్టుకు నీరందించే వరహాలగెడ్డ కళ తప్పుతోంది. దశాబ్దాలుగా పాలకుల నిర్లక్ష్యం కారణంగా రిజర్వాయర్ అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఫలితంగా పూడిక పేరుకుపోయి, పిచ్చిమొక్కలు పెరిగి మైదానంలా మారి నీటి నిల్వ సామర్థ్యం అడుగంటింది. మహేంద్రతనయ కొండల నుంచి వచ్చే నీటిని నిల్వ చేసేందుకు పలాస, మందస సరిహద్దులో లొత్తూరుకు వెళ్లే రహదారిలో 1978లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రూ.కోటికి పైగా నిధులతో వరహాలగెడ్డ రిజర్వాయరును నిర్మించారు. మెళియాపుట్టి, పలాస మండలాల్లోని 2వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించేందుకు రెండువైపులా మదుములు, కుడి వైపున భారీ సర్‌ప్లస్ వియర్ (పరుపు) నిర్మించారు. అయితే నిర్వహణ లోపంతో కేవలం వర్షాకాలంలో తప్ప మిగిలిన రోజుల్లో కనీసం పశువులు తాగేందుకు కూడా నీరు నిల్వ ఉండని దుస్థితి ఏటా ఏర్పడుతుంది. కిలోమీటరు పొడవునా రిజ ర్వాయరు గట్టు నిర్మించినా దశాబ్దాలుగా సరైన మరమ్మతులకు నోచు కోలేదు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదేళ్లవుతున్నా పట్టిం చుకోవడం లేదు. గట్టు పటిష్ఠం చేసి రిజర్వాయర్‌ను లోతు చేస్తే మరో వెయ్యి ఎకరాలకు నీరు అందించి పంటలు పండించడానికి ఎంతో ఉప యోగకరంగా ఉంటుందని రైతులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రిజర్వాయర్‌ను అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.



పిచ్చిమొక్కలు పెరిగిన దృశ్యం

చర్యలు చేపట్టాలి..

రిజర్వాయర్‌ను పటిష్ఠం చేసి అన్ని కాలాల్లో సాగునీరు ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలి. కేవలం వర్షాకాలంలోనే నీరు ఉంటుంది. మిగతా రోజుల్లో ఉండకపోవడంతో సాగునీరుకు ఇతర ప్రత్యామ్నాయాలపై ఆధారపడాల్సి వస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టిసారించి రిజర్వాయరును పటిష్ఠం చేసి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలి.

-ఎస్.త్రినాథ్, లొత్తూరు

తనిఖీల్లో రూ.9.17కోట్ల పట్టివేత

● నల్లగొండ ఎస్పీ చందనాదీప్తి

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 14: పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఆదివారం వరకు తనిఖీల్లో భాగంగా రూ.9.17కోట్ల నగదు, మద్యం, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు నల్లగొండ జిల్లా ఎస్పీ చందనాదీప్తి తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లావ్యాప్తంగా పటిష్ఠమైన తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. అంతర్రాష్ట్ర సరిహద్దు వెంట నిఘా ఉంచామని, వాడపల్లి, అడవిదేవులపల్లి, టెయిల్‌పాండ్, నాగార్జునసాగర్ వద్ద అంతర్రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు ఏర్పాటుచేసి అక్రమ రవాణాను అడ్డుకుంటున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికారుల సమన్వయంతో పని చేస్తున్నామని తెలిపారు. అలాగే అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులకు అనుబంధంగా అంతర్ జిల్లా సరిహద్దు చెక్‌పోస్టులు ఎన్‌హెచ్65పై కేతేపల్లి టోల్‌ప్లాజా, చిట్యాల పోలీస్‌స్టేషన్ పరిధిలోని వట్టిమర్తి వద్ద, మాల్ వద్ద, డిండి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నాటి నుంచి ఈ నెల 14 వరకు జిల్లావ్యాప్తంగా రూ.2.70కోట్ల నగదు, రూ.23.10లక్షల విలువైన మద్యం, రూ.5.13కోట్ల విలువైన ఆభరణాలు, ఇతర వస్తువులు సీజ్ చేసినట్లు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న నల్లగొండ ఎస్పీ చందనా దీప్తి

రూ.2.71లక్షల నగదు స్వాధీనం

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి పోలీసులు ఆదివారం చేపట్టిన వాహన తనిఖీల్లో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ముగ్గురు వ్యక్తులు తరలిస్తున్న రూ.2.71లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు కొండమల్లేపల్లి సీఐ రామ్మూర్తి తెలిపారు. తనిఖీల్లో భాగంగా ఇస్లావత్ నుంచి రూ.51వేలు, ఉయ్యాల వెంకటేశ్వర్లు నుంచి రూ.1.20లక్షలు, కుంభం శ్రీనివాస్ నుంచి రూ.లక్ష నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తనిఖీల్లో కానిస్టేబుల్ వెంకటకృష్ణ, రైటర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలు జరిగితే అంతే..!

● నాలుగు మండలాలకు ఒక్కటే ఫైర్ ఇంజన్ ● పరిష్కారంపై శ్రద్ధ ఏదీ? ● ఏటా పెరుగుతున్న ప్రమాదాలు

(నరసన్నపేట)

అది నరసన్నపేట నియోజకవర్గం.. శ్రీకాకుళం నగరానికి ఆనుకుని ఇటు హైవే.. అటు సముద్ర తీర ప్రాంతం కలిగిన నియోజకవర్గంలో నాలుగు మండలాలు.. ఈ మండలాల్లోని సుమారు 125 గ్రామాలున్నాయి. ఏ గ్రామంలో, ఎప్పుడు అగ్ని ప్రమాదం జరిగినా ఫైరింజన్ వచ్చేది మాత్రం నరసన్నపేట నుంచే.. నియోజకవర్గ కేంద్రంలో మాత్రమే అగ్ని మాపక దళం ఉంది. నరసన్నపేట, పోలాకి, జలుమూరు, సారవకోట మండలాలు ఈ అగ్నిమాపక కేంద్రంపై ఆధారపడాల్సి వస్తోంది. తరచూ ప్రమాదాలు జరుగుతున్నా ప్రమాద తీవ్రతను తగ్గించేందుకు అవకాశం లేకుండా పోతోంది. ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం ఇచ్చినా నరసన్నపేట నుంచి వాహనం వచ్చే సరికే మంటలను అదుపు చేసేందుకు ఆపసోపాలు పడాల్సి వస్తోంది. పైగా ఆస్తి నష్టం వాటిల్లుతోంది. దీంతో బాధి తులు ఆందోళనకు గురవుతున్నారు. ఇదిలా ఉండగా నర సన్నపేటలో ఉన్న వాహనం కాలపరిమితి కూడా ముగిసింది. అయినా అత్యవసర సేవల కు ఇదే వాహనంతో నెట్టుకొ స్తున్నారన్న విమర్శలొస్తున్నాయి. ఈ కేంద్రంలోని సౌకర్యాలు అరకొరగా ఉన్నాయి. ఫైరిం జన్‌లో నీటిని నింపేందుకు ఏర్పాటు చేసిన బోరు అప్పుడప్పుడు మొరాయిస్తోంది. దీంతో దూర ప్రాంతాలకు వెళ్లి నీటిని నింపాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో అగ్ని ప్రమాద ఘటన ప్రదేశానికి వెళ్లే సరికే జరగాల్సిన నష్టం జరిగిపోతోందన్న వాదనలు వినిపిస్తున్నాయి. వేసవిలో ఒకే రోజు రెండు, మూడు అగ్ని ప్రమాదాలు జరిగితే అంతేమరి.. కనీసం అంబులెన్స్ సౌకర్యం లేదు. అగ్నిమాపక కేంద్రానికి సారవకోట మండలంలో సుదూర ప్రాంతాలకు వెళ్లాలంటే 40 కిలో మీటర్లు దూరం ఉండటంతో ప్రమాదాలు నివారణ సాధ్యం కావడం లేదు. 2019 నుంచి ఇప్పటి వరకు ఈ నాలుగు మండలాల్లో సుమారు 300 అగ్ని ప్రమాదాలు జరిగినట్లు సమాచారం. అగ్ని ప్రమాదాలను నివారించాలంటే ఈ అగ్నిమాపక కేంద్రంలో సదుపాయాలు పెంచడంతో పాటు జలుమూరు మండలం చల్లవానిపేటలో మరో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంద ని ఆయా గ్రామాల ప్రజలు చెబుతున్నారు. ఈ దిశలో ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



నాలుగు మండలాలకు ఈ ఒక్క వాహనంతోనే సేవలు అందిస్తున్న సిబ్బంది

అత్యవసర పరిస్థితుల్లో తక్షణం స్పందించండి

పలాస: ఎటువంటి అగ్ని ప్రమాదాలతో పాటు ప్రకృతి వైపరీత్యాలు జరిగినే సిబ్బంది తక్షణం స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని అగ్నిమాపకశాఖ అధికారి బి.సోమేశ్వరరావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాల నివారణలో సిబ్బంది చేపడుతున్న చర్యలు అభి నందనీయమని, తితలీ తుఫాన్ సమయంలో సిబ్బంది చేసిన సేవ ప్రశంసలు అందుకుందన్నారు. అగ్నిప్రమాదాల్లో మృతి చెందిన సిబ్బందికి నివాళులు అర్పించారు. అనంతరం అగ్నిప్రమాద నివారణపై రూపొందించిన కర పత్రాలు, పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో సిబ్బంది ఎం.రమేష్ నాయుడు, కె.యుగంధర్, పి.శ్రీనివాసరావు, డి.ప్రేమ్‌కుమార్, టి.జనార్దనరావు, మన్మథరావు, రామినాయుడు, రాము పాల్గొన్నారు.



సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్ఎహెచ్‌వో సోమేశ్వరరావు

ఎన్నికల్లో వైసీపీని సమాధి చేయండి

● టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

టెక్కలి, ఏప్రిల్ 14: ఎన్నికల వేళ ప్రతిసారీ సీఎం జగన్ డ్రామాలు ఆడుతున్నారని, వీటికి చరమగీతం పాడి ఆ పార్టీని సమాధి చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం కోటబొమ్మాళి మండలం సౌడాం పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగన్ బస్సు యాత్రకు జనం రావడం మానేశారని, దీంతో గులకరాయి డ్రామాలకు ఒడిగట్టారని, జగన్ వచ్చాక రాజ కీయ కుట్రలు ఎక్కువయ్యాయని ఆరోపించారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీలు కలిసిన తరువాత జగన్‌కి వణుకు పుట్టిందన్నారు. కూటమి గెలుపుతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నేతలు కింజరాపు హరివర ప్రసాద్, వెలమల విజయలక్ష్మి, పూజారి శైలజ, తర్ర రామకృష్ణ, నంబాళ్ల శ్రీనివాస్, వెలమల కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ● టెక్కలి, సంత బొమ్మాళి మండలాల నుంచి ఆదివారం వందకు పైగా కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీ లో చేరాయి. వీరికి నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు కండువాలు కప్పి ఆహ్వానించారు. టెక్కలి మండలం గూడెం పంచాయతీ సవరకిల్లి, నీలాపురం గ్రామాల నుంచి పలువురు నేతలు, కార్యకర్తలు టీడీపీ లో చేరారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వంలో అభి వృద్ధి, సంక్షేమం దూరమయ్యాన్నారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. అచ్చెన్నాయుడు తోనే అభివృద్ధి సాధ్యమని, అందుకే వైసీపీని వీడి టీడీపీలో చేరామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బగాది శేషగిరి తదితరులు పాల్గొన్నారు.



సౌడాం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కింజరాపు అచ్చెన్నాయుడు

మిల్లర్ల మద్దతు

టెక్కలి: టెక్కలి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడును కోటబొమ్మాళి మిల్లర్ల సంఘం ప్రతినిధులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మిల్లర్ల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లగా టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మిల్లర్ల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం అచ్చెన్నాయుడును మిల్లర్ల సంఘం ప్రతినిధులు శాలువా కప్పి సత్కరించారు.

సేఫ్ పలాసగా మార్చుతా: శిరీష



వైశ్య సంఘం ప్రతినిధులతో మాట్లాడుతున్న గౌతు శిరీష

కాశీబుగ్గ: మంత్రి సీదిరి అప్పలరాజు అధికారాన్ని అడ్డుపెట్టుకొని వ్యాపారులపై దాడులు, వైశ్యుల భూములకు రక్షణ లేకుండా పోయిందని, తనకు అవకాశం ఇస్తే సేవ్ పలాస..సేఫ్ పలాసగా మార్చుతానని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి అభ్యర్థి గౌతు శిరీష అన్నారు. ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో ఆదివారం కళింగ వైశ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మా నాన్న శివాజీ పాలనలో ఏ ఒక్కరికి అన్యాయం జరగ లేదని, ఇటు వ్యాపారులు, అటు కార్మిక సంఘాల మధ్య ఏనాడూ తలదూర్చ లేదన్నారు. వ్యాపారులకు అన్ని విధాలా అండగా ఉంటానని, ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. వైశ్య సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. ఎన్డీఏ ప్రభుత్వం వల్లే అభివృద్ధి సాధ్యమని, ఇక్కడ శిరీషకు మద్దతు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గౌతు శివాజీ, వైశ్య సంఘం నేతలు బోయిన గోవింద రాజులు, కోరాడ హరగోపాల్, పీవీ రమణ, కోరాడ రమేష్, మల్లా శ్రీనివాస్ రావు, టంకాల రవి శంకర్ గుప్తా, శాసనపురి మురళీకృష్ణ, మల్లా రాఘవేంద్ర, సుబుద్ధి, పెంట ఉదయ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్'తో అందరికీ పథకాలు

సంతబొమ్మాళి: రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాల అమలు ద్వారా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతాయని టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు జీరు భీమారావు, రెడ్డి అప్పన్న అన్నారు. ఆదివారం కాపు గోదాయవలసలో ఇంటింటికి వెళ్లి సూపర్‌సిక్స్ పథకాలపై అవగాహన కలిగించారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా అచ్చెన్నాయుడు, ఎంపీగా రామ్మోహన్‌నాయుడులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయ కులు చిదపాన ధర్మార్జున రెడ్డి, పంగ అశిరి నాయుడు, సువ్వారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అరాచక పాలనకు స్వస్తి పలకాలి

జలుమూరు: రాష్ట్రంలో సాగుతున్న అరాచక పాలనకు స్వస్తి పలకాలని మాజీ జెడ్పీటీసీ బగ్గు సుగుణమ్మ అన్నారు. కరవంజ, మట్టవానిపేట, వెలుసోద గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి బగ్గు రమణ మూర్తిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెలమల రాజేంద్రనాయుడు, మండల కన్వీనర్ బగ్గు గోవిందరావు, మాజీ సర్పంచ్ జుత్తు అప్పలనాయుడు పాల్గొన్నారు.

టీడీపీలో వైసీపీ నేతల చేరికలు

కాశీబుగ్గ: పదో వార్డులో వైసీపీ సీనియర్ నాయకులు టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన లండ పెంటారావు, పైల తాతారావు, సనపల గోవింద్ తదితరులకు గౌతు శిరీష కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు లొడగల కామేశ్వరరావు యాదవ్, బదాడ ఉమాకాంత్, చిలకమ్మ, కామేష్, శ్రీను, దుర్గారావు, వైకుంఠ రావు, ప్రశాంత్, శ్రీకాంత్, గిరి తదితరులు పాల్గొన్నారు. ● **హరిపురం:** నారాయణపురం పంచాయతీ మల్లేనపేట గ్రామంలో సుమారు 70 వైసీపీ కుటుంబాలు ఆదివారం టీడీపీలో చేరాయి. వీరికి ఎన్డీఏ అభ్యర్థి గౌతు శిరీష కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. టీడీపీతోనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని, ఎమ్మెల్యేగా శిరీష, ఎంపీగా రామ్మోహన్ నాయుడులను గెలిపించుకుంటా మన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దాసరి తాతారావు, భావన దుర్యోధన, గుంట నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

బోరుభద్రలో వైసీపీ సర్పంచ్‌కు చేదు అనుభవం

● వీధి లైట్లు వేయలేదంటూ నిలదీత

● వెనుదిరిగిన కవిటి ఎర్రన్న

నందిగాం: వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యేలను గెలిపించాలని ప్రచారానికి వెళ్లిన సర్పంచ్‌కు చేదు అనుభవం ఎదురైంది. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.. బోరుభద్ర గ్రామంలో ఆదివారం రాత్రి స్థానిక సర్పంచ్ కవిటి ఎర్రన్న మద్దతుదారులతో కలిసి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ కరపత్రాలను అందిస్తుండగా సర్పంచ్‌వి అయి మాకు ఏం ఉపకారం చేశావంటూ స్థానికులు నిలదీశారు. ఆరు నెలలుగా వీధి లైట్లు వెలగడం లేదని చెప్పినా పట్టించుకోలేదని ప్రశ్నించగా బల్బులున్నాయి.. వేస్తామంటూ సర్పంచ్ చెప్పడంతో ఎవరింటిలో ఉన్నాయంటూ స్థానికులు ప్రశ్నించారు. వైసీపీ ప్రచారంలో వలంటీర్ ఎలా పాల్గొంటున్నారని వారు ఆగ్రహం వ్యక్తంచేశారు. దీంతో ఆయన అక్కడి నుంచి జారుకున్నారు.

ఆదిత్యుని ఆదాయం రూ.4.55 లక్షలు

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారికి ఆదివారం రూ.4,55,600 ఆదా యం లభించింది. వీటిలో టిక్కెట్ల రూపేణా రూ.1,72,600, విరాళాలు రూ.85,798, ప్రసాదాల ద్వారా రూ.1,97,115 ఆదాయం లభించినట్లు ఈవో ఎస్.చంద్రశేఖర్ తెలిపారు.



కోలాట ప్రదర్శన దృశ్యం

ఆలయంలో ధర్మపథం

ఆరోగ్య ప్రదాత అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఆదివారం ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో ధర్మపథం కార్యక్రమం నిర్వహించారు. విశాఖకి చెందిన భవదీయం ఆలయ సేవాసంఘం వారిచే అనివెట్టి మండపంలో కోలాటం ప్రదర్శ న చేపట్టారు. కార్యక్రమంలో ఈవో ఎస్.చంద్రశేఖర్, సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

పెయింటర్ ఆత్మహత్య

నరసన్నపేట: జమ్ము పంచాయతీ గడ్డయ్యపేట జగనన్న కాలనీలో ఉంటున్న పెయింటింగ్ మేస్త్రి గండి సోమేశ్వరరావు (62) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈనెల 11 రాత్రి ఇంటి వద్ద ద్విచక్ర వాహనంపై బయలుదేరిన సోమేశ్వరరావు ఆదివారం సాయంత్రం సత్య వరం జంక్షన్ వద్ద చెరువు గట్టుపై విగతజీవిగా కనిపించాడు. మద్యంలో పురుగుల మందు కలిపి సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమిక సమాచారం. ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు. ఆయన కుమారుడు గిరిబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అశోక్‌బాబు తెలిపారు.

50 లీటర్ల సారా స్వాధీనం

మెళియాపుట్టి: మండల పరిధిలోని జాడుపల్లి పంచాయతీ గొల్లబంజరు గ్రామంలో ఆదివారం 50 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ టి.రాజేష్ తెలిపారు. ఆదివారం జాడుపల్లి, గొల్లబంజరు గ్రామాల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి తనిఖీ చేయగా సారా దొరికిందన్నారు. గ్రామాల్లోకి కొత్త వ్యక్తులు వస్తే సమాచారం ఇవ్వాల న్నారు. కార్యక్రమంలో పాతపట్నం సీఐ నల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

భగవంతుడు ధర్మ పక్షపాతి

చింతాడపేట(పోలాకి): భగవం తుడు ధర్మ పక్షపాతని, ధర్మాన్ని ఆచ రించే వారికి రక్షణగా ఉంటాడని శివా నంద ధర్మక్షేత్రం ప్రతినిధి యాలాల శ్రీనివాసరావుస్వామి అన్నారు. ఆదివారం చింతాడపేట స్వామి రామయోగి సేవాశ్రమంలో ఆదివారం సత్సంగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చింతన, గర్వం లేకుండా మనిషి జీవించినంతకాలం జీవితం సాఫీగా సాగి పోతుందన్నారు. కార్యక్రమంలో సేవాశ్రమ అధ్యక్షుడు బమ్మిడి విశ్వనాథం, అప్పలనాయుడు, లక్ష్మణరావు, గోవిందరావు, గోపాలస్వామి పాల్గొన్నారు.

సమ సమాజ స్థాపనే అంబేడ్కర్ లక్ష్యం

హిరమండలం: సమ సమాజ స్థాపనే డా.బీఆర్ అంబేడ్కర్ లక్ష్యమని సినీ నటుడు ఆర్. నారాయణమూర్తి అన్నారు. ఆదివారం కొండరాగోలు గ్రామంలో భీమ్‌సేన యూత్, గ్రామస్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం తయారీలో అంబేడ్కర్ పాత్ర ప్రశంసనీయమన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రుంకు అప్పారావు, రిటైర్డ్ ప్రత్యేక ఉప కలెక్టర్ లింగాల గరికివాడు, కోపరేటివ్ సొసైటీ సహాయ రిజిస్ట్రార్ తెప్ప పాండు రంగారావు, యువకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నారాయణమూర్తి

న్యాయం కోసం తిరుగుతున్నా: కలమట

హిరమండలం: న్యాయం కోసం తిరుగుతున్నానని, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకట రమణమూర్తి అన్నారు. ఆదివారం ధనుపురం గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలను కలిశారు. తనకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

సానుభూతి కోసం సీఎం జగన్ కొత్త డ్రామా

టెక్కలి: సీఎం జగన్ ఎన్నికల ముందు సానుభూతి కోసం కొత్త డ్రామాకు తెర లేపా రని టెక్కలి, నందిగాం మండలాల టీడీపీ అధ్యక్షులు బగాది శేషగిరి, పినకాన అజయ్ కుమార్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. గత ఎన్నికల ముందు కోడికత్తి డ్రామా, ఈసారి గులకరాయి దాడి, పింఛన్‌దారులతో శవ రాజ కీయాలకు పాల్పడ్డారని ఆరోపించారు. సీఎం పర్యటనలో రాయి విసిరిన వ్యక్తిని పట్టుకో వడంలో పోలీసులు వైఫల్యం చెందారన్నారు. వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధిచెప్పే సమయం ఆసన్నమైందన్నారు.

ఐదేళ్లలో ఒక్క పనీ చేయలేదు

అరసవల్లి: ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలకు చెప్పుకునేందుకు ఒక్క మంచిపనీ చేయలేదని, ఈ ఎన్నికలో ఏం చెప్పాలో తెలియక సానుభూతి కోసం గులకరాయి డ్రామా ఆడారని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పీఎంజే బాబు విమర్శించారు. జిల్లా పార్టీ కార్యాల యంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ ఐదేళ్లలో ఒక్క పరిశ్రమ లేదు, ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు, ప్రచారంలో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోలేక ఇటువంటి కొత్త నాట కాలు ఆడుతున్నాడన్నారు. ఈ డ్రామాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. బీసీ సాధి కార సమితి రాష్ట్ర సభ్యుడు కేవీ రామరాజు, బొనిగి భాస్కరరావు పాల్గొన్నారు.

ఘనంగా విషు సంక్రమణ హోమం

పలాసరూరల్: జగన్నాథ ఆలయంలో జైజగన్నాథ్ ఒడియా బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మేష సంక్రమణం (విషు సంక్రమణం) సందర్భంగా ఆదివారం హోమం, ప్రత్యేక పూజలు చేపట్టారు. ఒడియా నూతన సంవత్సర వేడుకలను ఈ సంక్రమణం నుంచి ప్రారంభించడం ఆనవాయితీ. సంఘం కార్యదర్శి బాబూరావు పండా, రాఘవ పండా, దాస్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్రం అగ్రగామి: ఎంపీ



'నా మొదటి ఓటు' పోస్టర్లను ప్రదర్శిస్తున్న ఎన్డీఏ అభ్యర్థులు రామ్మోహన్ నాయుడు, రమణమూర్తి

ఈదులవలస జంక్షన్(పోలాకి): రాజధాని లేని, అభివృద్ధికి నోచుకోని రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని, అందువల్ల ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించాలని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ఆదివారం ఈదుల వలసలోని ప్రైవేటు ఫంక్షన్ హాలులో యువతతో ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్నది ఎన్డీఏ కూటమి ప్రభుత్వమని, సీఎంగా చంద్రబాబు తొలి సంతకం ఉపాధ్యాయ ఖాళీల భర్తీ, రాష్ట్రానికి ప్రత్యేక హోదా తదితర అంశాలపై ఉంటుందన్నారు. నరసన్నపేట నియోజకవర్గంలో టీడీపీ హయాంలోనే అభివృద్ధి చెందిందని అన్నారు. ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి రమణమూర్తితో పాటు తనను ఎంపీగా గెలిపించాలని కోరారు. 'నా మొదటి ఓటు' పోస్టర్లను ఆవిష్క రించారు. కార్యక్రమంలో ఉమ్మడి అభ్యర్థి బగ్గు రమణమూర్తి, నేతలు బగ్గు సునీల్, బగ్గు అర్చన, జల్లు చంద్రమౌళి, ఎంపీ నాయుడు, శాంతారావు, పల్లి సూరిబాబు, బీజేపీ నాయకుడు లక్ష్మణరావు, జనసేన నాయకుడు దండాసి పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతో అభివృద్ధి: గోవిందరావు

కొత్తూరు/ఎల్ఎన్‌పేట: కూటమి ప్రభుత్వంతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఉమ్మడి అభ్యర్థి మామిడి గోవింద రావు అన్నారు. ఆదివారం కొత్తూరు మండలం నివగాం, ఎల్ఎన్‌పేట మండలం చొర్లంగి పంచాయతీ బిడ్డికపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. సూపర్‌సిక్స్ పథకాల కరప త్రాలు అందించారు. ఇదిలా ఉండగా కొత్తూరు మండలం మదనాపురం, ఎల్ఎన్‌పేట మండలం బిడ్డికపేట గ్రామానికి చెందిన 50 కుటుంబాల వైసీపీ నేతలు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. వీరికి గోవిందరావు కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు వి. గోవిందరావు, కె.కృష్ణమాచారి, ఎ.పోలినాయుడు, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



కొత్తూరు: టీడీపీలో చేరుతున్న వారితో మాట్లాడుతున్న గోవిందరావు

కాంగ్రెస్‌తోనే దేశ సమగ్రాభివృద్ధి

● ఏఐసీసీ కార్యదర్శి మనోజ్ చౌహాన్

అరసవల్లి: దేశ ఐక్యత, సమగ్రాభివృది కాంగ్రెస్‌తోనే సాధ్యమని, రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఏఐసీసీ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ఎన్నికల పరిశీలకుడు మనోజ్ చౌహాన్ కోరారు. స్థానిక ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో శ్రీకాకుళం పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థులు, పార్టీ మండల అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల బాధ్యులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయ న మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు రూ.2లక్షల రుణ మాఫీ, రాష్ట్రానికి పదేళ్ల గ్యారెంటీతో ప్రత్యేక హోదా, పేద కుటుంబంలోని మహిళకు సంవత్సరానికి రూ.లక్ష ఆర్థిక సాయం, వృద్ధులు, వితంతువులకు రూ.4 వేల పెన్షన్ అందిస్తామన్నారు. రెండు లక్షల ప్రభుత్వోద్యోగాల భర్తీ, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్నారు. ఈ సందర్భంగా నాయకులంతా విజయం కోసం ఐక్యతా నినాదాలు చేశారు. అనంతరం నియోజక వర్గాల వారీగా ఎన్నికల ప్రచార వ్యూహంపై చర్చించారు. డీసీసీ అధ్యక్షుడు పేడాడ పరమేశ్వరరావు అధ్యక్షతన జరి గిన కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, నేతలు పైడి నాగభూషణరావు, మజ్జి త్రినాధబాబు, బమ్మిడి గంగాధరరావు, చింతాడ దిలీప్, ఎల్.రామారావు, అంబటి కృష్ణ, రెల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ఐక్యతా నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ నేతలతో ఏఐసీసీ కార్యదర్శి మనోజ్ చౌహాన్

సరిహద్దులో ప్రతి వాహనం తనిఖీ చేయాలి

● ఎస్ఈబీ డిప్యూటీ కమిషనర్ రామచంద్రమూర్తి

మెళియాపుట్టి: ఒడిశా సరిహద్దు ప్రాంతంలో ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఎస్ఈబీ డిప్యూటీ కమిషనర్ రామచంద్రమూర్తి ఆదేశించారు. ఆంధ్ర-ఒడిశా సరిహద్దులోని వసుంధర చెక్‌పోస్టును ఆదివారం తనిఖీ చేశారు. ప్రతి వాహనం వివరాలను నమోదు చేయాలన్నారు. ఒడిశా మద్యం రవాణా చేసేందుకు వీలులేదన్నారు. సారాతయారీ దార్లపై కేసులు నమోదు చేయాలన్నారు. ఎన్నికలు పూర్తయ్యేంత వరకు రాత్రీ, పగలు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీసులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. రికార్డులను పరిశీలించారు. ఏసీ హనుమంతరావు, ఎస్ఈబీ అధికారులు భాగ్యం, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



చెక్‌పోస్టును పరిశీలిస్తున్న ఎస్ఈబీ డీసీ

నక్సల్‌బరీ, శ్రీకాకుళ ఉద్యమాలు స్ఫూర్తిదాయకం

పలాసరూరల్: నక్సల్‌బరీ, శ్రీకాకుళ ఉద్యమాలు దేశానికి దిక్సూచిగా నిలబడ్డాయని, పోరాటంతోనే సమస్యలను పరిష్కరించవచ్చని నమ్మిన వ్యక్తి పైల వాసుదేవరావు అని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి, పీవోడబ్ల్యూ జాతీయ కన్వీనర్ సంధ్య అన్నారు. మామిడిపల్లి గ్రామంలో విప్లవోద్యమనేత పైల వాసుదేవరావు 14వ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా 'నక్సల్‌బరీ శ్రీకాకుళ విప్లవ ఉద్యమం-నేటి సమకాలీనత' అంశంపై సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాడు నక్సల్‌బరీ ఉద్యమంతో స్ఫూర్తి పొంది శ్రీకాకుళ ఉద్దానం పోరు, గోదావరి ప్రతిఘటన పోరాటాలు చరిత్రలో నిలిచిపో యాయన్నారు. పోరాడితే తప్ప ప్రజలకు హక్కులు రావని తెలుసుకున్న వాసుదేవ రావు ముందు ఉండి పోరాటాలు నడిపి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు, రాష్ట్రకార్యవర్గ సభ్యుడు సాగర్, ఇఫ్టూ జిల్లా కన్వీనర్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీవోడబ్ల్యూ జాతీయ కన్వీనర్ సంధ్య

ఘనంగా సామూహిక కుంకుమార్చనలు

నందిగాం: నందిగాం సామాలమ్మతల్లి అమ్మవారి ఆలయ ఐదో వార్షికోత్సవం ఆదివారం ప్రారంభమైంది. ఈ ఉత్సవాల్లో భాగంగా గ్రామ పురోహితుడు మేడేపల్లి రమేష్‌శర్మ ఆధ్వర్యంలో సామూహిక పూజలు, కుంకుమార్చనలు చేపట్టారు. అంతకు ముందు దంపతులతో హోమాలు, రక్షాబంధన్ తదితర కార్యక్రమాలు నిర్వహించారు.



సామూహిక కుంకుమార్చనల్లో పాల్గొన్న భక్తులు

అయ్యప్ప ఆలయంలో..

మందస: స్థానిక బొట్టేశ్వర ఆలయం ప్రాంగణంలోని అయ్యప్ప స్వామికి ఆదివారం ప్రత్యేక పూజలు చేపట్టారు. అయ్యప్ప స్వామి జయంతి సందర్భంగా ఉదయం దీపారాధన, నిత్యపూజలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. మధ్యాహ్నం అన్నసంతర్పణ, సాయంత్రం భజన కార్యక్రమాలు చేపట్టారు.


టెక్కలి: అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు


నరసన్నపేట: పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బగ్గు


ఎచ్చెర్ల: బీఆర్ఏయూలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి

● జయంతి కార్యక్రమాల్లో వక్తల పిలుపు


కాశీబుగ్గ: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అచ్చెన్నాయుడు, శిరీష

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లాలో అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని దళిత సంఘ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ సేవలను గుర్తుచేసుకున్నారు.


పాతపట్నం: కోర్టు కూడలిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న యువజన సంఘ నాయకులు


ఇచ్ఛాపురం: బెల్లుపడ ఎస్సీ వీధిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు


ఆమదాలవలసలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న టీడీపీ నాయకులు


కలెక్టరేట్: టీడీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పీఎంజే బాబు తదితరులు

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం

జిల్లాలో వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. ఆయా కుటుంబాల్లో విషాదం నెలకొంది.

సంబరానికి వెళ్తుండగా..

సోంపేట: బారువ జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డుప్రమాదంలో రాజాం గ్రామానికి చెందిన డొక్కరి నాగేశ్వరరావు దుర్మరణం పాలయ్యాడు. ఎస్ఐ చంద్రశేఖర్ కథనం మేరకు... రాజాం గ్రామానికి చెందిన నాగేశ్వరరావు, తోట సన్యాసితోజింకిభద్రలో బంధువుల ఇంట్లో జరుగుతున్న సంబరానికి ద్విచక్ర వాహనంపై ఆదివారం ఉదయం బయలుదేరాడు. పలాస నుంచి ఇచ్ఛాపురం వైళ్తుండగా కొర్లాం సమీపంలో బారువరోడ్డు వైపు తిరుగుతుండగా వెనుక నుంచి వస్తున్న లారీ కిందపడ్డారు. దీంతో నాగేశ్వరరావు మృతిచెందాడు. సన్యాసి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఈమేరకు ఎస్ఐ కేసు నమోదుచేశారు. నాగేశ్వరరావుకు భార్య డిల్లమ్మ, ఇంటర్ చదువుతున్న కుమార్తె మాధురి, ఏడో తరగతి చదువుతున్న ఓంకార్ ఉన్నారు.

స్నేహితుడి పెళ్లికి వెళ్లి వస్తుండగా..

లావేరు:స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలోని బొంతుపేట గ్రానైట్ పరిశ్రమ సమీపంలో శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బంటు దుర్గారావు (30) అక్కడిక్కడే మృతిచెందాడు. దూసి గణేష్‌కు తీవ్రగాయాలయ్యాయి. లావేరు పోలీసులకథనం మేరకు... మండలంలోని చినకొత్తకోటకు చెందిన దుర్గారావు, గణేష్ కొంతకాలంగా తగరపువలసలో ఓ ప్రైవేటు పరిశ్రమలో కార్మికులుగా పని చేస్తున్నారు. అదేపరిశ్రమలో పనిచేస్తున్న స్నేహితుడు సంతోష్ వివాహానికి శనివారం శ్రీకాకుళం సమీపంలోని భైరి సింగుపురం వచ్చారు. తిరిగి ద్విచక్రవాహనంతో తగరపువలస బయలుదేరారు.బొంతుపేట వద్ద ముందున్న వాహనాన్ని ఓవర్‌టెక్ చేయడంతో ద్విచక్రవాహనం అదుపు తప్పి పడిపోయింది. దీంతో వెనుక కూర్చొన్న దుర్గారావుకు తీవ్రగాయాలుకావడంతో అక్కడిక్కడే మృతి చెందాడు.ద్విచక్రవాహనం నడుపుతున్న గణేష్‌కు గాయాలుకావడంతో 108 సహాయంతో కొండములగాం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దుర్గారావు తండ్రి ఆదినారాయణ ఫిర్యాదుమేరకు లావేరు పోలీసులు కేసు నమోదు చేశారు.

అనుమానాస్పదస్థితిలో ఒకరి మృతి

బూర్జ: మండలంలోని పెద్దపేట పంచాయతీ బొమ్మికలో జంగాలపాడుకు చెందిన చంద్రయ్య (48) అనుమానాస్పదస్థితిలో మృతిచెందినట్లు ఎస్ఐ జీవీ ప్రసాద్ ఆదివారం తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు.. చంద్రయ్య శనివారం బంధువుల వివాహం నిమిత్తం బయలుదేరాడు. బొమ్మిక వద్ద రహదారి పక్కన తాటిచెట్లవద్ద విగతజీవిగాపడి ఉండడాన్ని స్థానికులు గుర్తించారు. తొలుత మద్యం మత్తులో ఉన్నాడేమోనని ఎవరూ పట్టించుకోలేదు. ఎంతసేపైనా అక్కడ నుంచి వెళ్లకపోవడంతో పోలీసులకు సమాచారంఇచ్చారు. చంద్రయ్యకు గతంలో టీబీ జబ్బుఉండేది. అయితే దానికి సంబంధించి ఎటువంటి మందులు వాడలేదని ఆయన భార్య ఇచ్చిన ఫిర్యాదులోపేర్కొంది.తన భర్త మృతికి గల కారణాలను దర్యాప్తు చేసి న్యాయంచేయాలని చంద్రయ్య భార్య ఫిర్యాదులో కోరింది.

మద్యం మత్తులో యువకుడి హల్‌చల్

అరసవల్లి/శ్రీకాకుళంక్రైం:శ్రీకాకుళంలోని అరసవిల్లి మిల్లు జంక్షన్ ట్రాఫిక్ ఐలాండ్‌వద్ద ఆదివారంసాయంత్రం ఏడుగంటల సమయంలో కేకేనాయుడుపేటకు చెందిన యువకుడు మణిభూషణ్ హల్‌చల్ చేశాడు. మద్యం మత్తులో మిల్లు జంక్షన్ వద్ద ద్విచక్రవాహనంపై వస్తూ ట్రాఫిక్ పోలీసుల కంటపడ్డాడు. అతిగా మద్యం సేవించి ఉన్న మణిభూషణ్‌ను గమనించి పోలీసులు వాహనాన్ని స్వాధీనం చేసుకుని నిలువరించే ప్రయత్నం చేశారు. పోలీసుల మాటలను వినకుండా రోడ్డు మధ్యలోకి వచ్చి పడుకుని కేకలు వేస్తు వీరంగం సృష్టించాడు. పోలీసులు ఎంత చెప్పినా వినకపోవడంతో కుటుంబసభ్యులను సంప్రదించగా వారు వచ్చారు. అనంతరం ద్విచక్రవాహనాన్ని స్టేషనకు తరలించి, ఆయనపై డ్రంకన్ డ్రైవ్ కేసు నమోదు చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

సమస్యాత్మక గ్రామాల్లో కార్డెన్‌సెర్చ్


మెట్టవలసలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

జి.సిగడాం: మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో ఆదివారం పోలీసులు, ప్రత్యేక కేంద్ర బలగాల సిబ్బంది కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. జేఆర్‌పురం సీఐ ఆధ్వర్యంలో సిబ్బంది మెట్టవలస తదితర గ్రామాల్లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రశాంత ఎన్నికలకు సహరించాలని కోరారు. ఎవరైనా అల్లర్లు సృష్టించినా, అవాంచనీయ ఘటనలకు పాల్పడినాచర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పత్రాలులేని ఆరు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు.కార్యక్రమంలో ఎస్ఐ వై.మధుసూదనరావు పాల్గొన్నారు.

దేశ పురోగతిలో భాగస్వాములు కావాలి

● బీసీ సంక్షేమ సంఘం డాక్టర్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు బొడ్డేపల్లి సురేష్


మాట్లాడుతున్న డాక్టర్ సురేష్

గుజరాతీపేట:దేశంలో అసమానతలను రూపుమాపేందుకు జీవితమంతా పోరాడిన మహనీయుడు అంబేడ్కర్ అని ప్రముఖ వైద్యుడు, సంఘ సేవకుడు, బీసీ సంక్షేమ సంఘం డాక్టర్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, సన్‌రైజ్ హాస్పిటల్ అధినేత లయిన్ డాక్టర్ బొడ్డేపల్లి సురేష్ తెలిపారు. ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశ పురోగతికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆదివారం అంబేడ్కర్ 133 జయంతి పురస్కరించుకుని స్థానిక ఆదివారంపేటలోని అంబేడ్కర్ విగ్రహానికి సురేష్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీడిత జనోద్ధరణ కోసం అంబేడ్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్డీవో పీఎంజే బాబు, బోనెల రమేష్, గ్రామ పెద్దలు వెంకటేశ్వరరావు, అధ్యాపకులు చంద్రమౌళి, శ్రీనివాసరావు, పంకు బ్రదర్స్, ఆదివారంపేట యువజన సంఘం సభ్యులు, ఆటో, కార్మిక సంఘాల ప్రతినిధులు, సన్‌రైజ్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

● బరంపురం సబ్ కలెక్టర్ దీనా దస్తగిర్


మాట్లాడుతున్న దీనా దస్తగిర్

ఇచ్ఛాపురం: ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఇరు రాష్ట్రాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని బరంపురం సబ్ కలెక్టర్ దీనా దస్తగిర్ కోరారు. ఆదివారం బరంపురం కలెక్టరేట్‌లో ఇరు రాష్ట్రాల రెవెన్యూ, పోలీస్ అధికారులతో ఇంటర్ స్టేట్‌కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దీనా దస్తగిర్ మాట్లాడుతూ సరిహద్దు చెక్‌పోస్టులు వద్ద తనిఖీలు ముమ్మరం చేయాలని కోరారు.అక్రమ మద్యం, నగదు, మాదక ద్రవ్యాల రవాణా నియంత్రణకు తీసుకోవల్సిన చర్యలు తదితర అంశాలపై ఇరు రాష్ట్రాల అధికారులు చర్చించారు. సమావేశంలో పలాస ఆర్డీవో భరత్ నాయక్, కాశీబుగ్గ డీఎస్పీ బి.నాగేశ్వర రెడ్డి, ఇచ్ఛాపురం ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుదర్శన్ దొర, ఇచ్ఛాపురం, సోంపేట సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

కూటమి విజయం తథ్యం: అశోక్


ఇచ్ఛాపురం: సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న అశోక్

ఇచ్ఛాపురం: రాష్ట్రంలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి విజయం తథ్యమని ఎమ్మెల్యే బెందాళం అశోక్ దీమా వ్యక్తం చేశారు. ఆదివారం ఈదుపురం పంచాయతీ పరిధిలో ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి దాసరిరాజు,టీడీపీ నాయకులు దక్కత డిల్లీరావు, కర్రి నాగరాజు పాల్గొన్నారు.

ఎన్ఐఏతో దర్యాప్తు చేయాలి

కవిటి: రాష్ట్రంలో వైసీపీ కుట్రరాజకీయాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బి.అశోక్ తెలిపారు.జగన్‌రెడ్డిపై దాడి సంఘటనను ఎన్ఐఏతో దర్యాప్తు చేయాలని డిమాండు చేశారు. ఆదివారం రామయ్యపుట్టుగలో విలేకరులతో మాట్లాడుతూ నాడు సానుభూతికోసం వివేకానందరెడ్డిని చంపి గుండెపోటుగా ప్రచారం చేశారన్నారు. ఎన్నికల ముందు సానుభూతి కోసం కోడికత్తి డ్రామాలాడించి దళిత యువకుడ్ని ఐదేళ్లు జైల్లో పెట్టారన్నారు. తాజాగా గులకరాయి దాడితో మరో సానుభూతి కుట్రకు తెరతీశారని విమర్శించారు. చీకట్లో బస్‌పైన జగన్‌రెడ్డి ఉంటే రక్షణగా బుల్లెట్ షీట్లు ఎందుకు అడ్డు పెట్టలేదో అధికారులు చెప్పాలని కోరారు. జగన్‌రెడ్డితోపాటు వెల్లంపల్లి శ్రీనివాస్‌కు ఎడమ కంటిపైనే గాయాలు కావడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. టీడీపీపైకి నెట్టివేయడం, సానుభూతి కోసం ప్రజలను మోసం చేయడం వైసీపీ కుట్రలో బాగమేనన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి: కూన


సరుబుజ్జిలి: కండువావేసి టీడీపీలోకి ఆహ్వానిస్తున్న కూన రవికుమార్

ఆమదాలవలస: టీడీపీ అధినేత చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని 20వ వార్డు వెంగళరావుకాలనీ, 17వ వార్డు పూజారిపేటల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

● సరుబుజ్జిలి:మండలంలోని పురుషోత్తపురానికి చెందిన వైసీపీనాయకులు కిల్లి లక్ష్మణరావు, కుటుంబ సభ్యులు, అనుచరులతో ఆదివారం టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ ఆధ్వర్యంలోచేరారు. అలాగే ఆమదాలవలస మునిసిపాలిటీ 15వ వార్డుకు చెందిన పాతిన రమణ, బగాది పెద్దబాబు ఆధ్వర్యంలో 20 కుటుంబాలు టీడీపీ చేరాయి.కార్యక్రమంలో కూటమి నాయకులు సూరప్పల నాయుడు, రామ్మోహన్, కిల్లి సిద్ధార్థ, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, తమ్మినేని గీతాసాగర్, నూకరాజు,సనపల ఢిల్లీశ్వరరావు, తమ్మినేని చం ద్రశేఖర్, పాత్రుని పాపారావు, శివ్వాల సూర్యనారాయణ, గడ్డెయ్య, కిల్లి లక్ష్మీ, గోవిందరావు, శ్రీదేవి పాల్గొన్నారు.

వైభవంగా ధనరాజ తులసమ్మ సంబరం


ఆలయం వద్ద బారులు తీరిన భక్తులు

ఇచ్ఛాపురం: లొద్దపుట్టి గ్రామదేవత ధనరాజ తులసమ్మ తల్లి వార్షికోత్సవం పురస్కరించుకుని సంబరాన్ని వైభవంగా నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో పూజారులు అఖండ దీపం వెలిగించి పూజలు ప్రారంభిం చారు. అమ్మవారికి పసుపునీరు, పానకాలతో అభిషేకాలు జరిపి ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు చుట్టు పక్కల గ్రామాల నుంచి వేలాదిగా తరలివచ్చారు.ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే బెందాళంఅశోక్ టీడీపీ నాయకులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద అవాంఛనీయ సంఘటలను చోటుచేసుకోకుండా సీఐ ఇమ్మాన్యుయేల్ రాజు ఆదేశాల మేరకు పట్టణ రూరల్ ఎస్ఐలు సత్యనారాయణ, లక్ష్మణరావు బందోబస్తు ఏర్పాటుచేశారు.

గీతా యజ్ఞంతో మనశ్శాంతి

శ్రీకాకుళంకల్చరల్:గీతాయజ్ఞంలో పాల్గొనడంతో మనశ్శాంతి లభిస్తుందని బ్రహ్మకుమారీ శ్రీలక్ష్మి తెలిపారు. ఆదివారం శ్రీకాకుళంలోని మండల వీధిలో బ్రహ్మకుమారి భవనంలో గీతాయజ్ఞం, యోగా, మెడిటేషన్ నిర్వహించారు. కార్యక్రమంలో శారద, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

రాక్షస పాలనకు చరమగీతం పలకాలి

● టీడీపీ ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి


రణస్థలం: మెంటాడ గ్రామస్థులను ఆహ్వానిస్తున్న కలిశెట్టి

లావేరు: రాష్ట్రంలో రాక్షసపాలనకు చరమగీతంపలకాలని టీడీపీ ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని మురపాకలో ఎన్డీఏ కూటమి ఎచ్చెర్ల, విజయనగరం ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థులు నడుకుదిటి ఈశ్వరరావు, కలిశెట్టిఅప్పలనాయుడు ఆత్మీయ సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా విజయనగరం మాజీ ఎంపీ పూసపాటి అశోక గజపతి రాజు మాట్లాడుతూ మద్యపాన నిషేధమని చెప్పిన సైకో సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.1.54 లక్షల కోట్లు అవినీతి జరిగిందని ఆరోపించారు.ఈసందర్భంగా మురపాకకు చెందిన జల్లేపల్లి జనార్దనరావు, మద్ది కనకయ్య, గేదెల రామన్న, డాక్టర్ బాబ్జీ, జోగారావుతోపాటు 350 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరాయి. కార్యక్రమంలో కూటమి నాయకులు ముప్పిడి సురేష్, తోటయ్యదొర, లంక శ్యామలరావు, డాక్టర్ విశ్వక్సేన్, పైడి వేణుగోపాల్, బెందు మల్లేష్, భువనేష్ పిన్నింటి మధుబాబు, లంక నారాయణరావు పాల్గొన్నారు.

●రణస్థలం:మెంటాడకు చెందిన సీరపు పైడియ్యరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ కార్యకర్తలు కలాహస్త్రీ రాజు, ముక్కు రమణ, ముక్కు చిన్న,ముక్కుపాపారావు, లండ త్రినాథ, కె.మహేష్,ఎం.లక్ష్మీ, రమణ, ఎం.సూర్యనారాయణ, ఎం.ఆదినారాయణ, రాంబాబు, జి.సన్యాసిరావు, కన్నయ్య, పండోడు ఎన్డీఏ కూటమిలో చేరారు. వీరికిరణస్థలంలో మాజీ మంత్రి అశోకగజపతి రాజు, ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఈఆర్, ఎంపీ అభ్యర్థి అప్పలనాయుడు కండువాలు వేసి ఆహ్వానించారు.

వైసీపీ మాయలో పడొద్దు: గొండు శంకర్

అరసవల్లి:కూటమిని అడ్డుకోలేక అసత్య ప్రచారానికి దిగుతున్నారని శ్రీకాకుళం నియోజకవర్గ టీడీపీ,జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ ఆరోపించారు. వలంటీర్ వ్యవస్థను వైసీపీ కోసం వాడుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. వలంటీర్ల వ్యవస్థను టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొనసాగిస్తుందని, వైసీపీ మాయలో పడొద్దని కోరారు. ఆదివారం శ్రీకాకుళంలోని జిల్లాపరిషత్ ఎదురుగా గల హెచ్‌బీకాలనీలో శ్రీకాంత్‌వర్మ ఆధ్వర్యంలో సూపర్‌సిక్స్ పథకాలపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కోరాడ సర్వేశ్వరరావు, ఉదయ్, గురుప్రసాద్, కామేష్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి శవ్వాన ఉమామహేశ్వరి, జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు, దుర్గారావు గాంధీ, సురేష్‌సింగ్ బాబు, టీడీపీ నాయకులు అంబటిలక్ష్మీరాజ్యం, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కొర్ను నాగార్జున ప్రతాప్ పాల్గొన్నారు. కాగా శ్రీకాకుళం మండలంలోని పాత్రునివలసకు చెందిన 20 కుటుంబాలు మాజీ సర్పంచ్ పంచిరెడ్డి అప్పలనాయుడు ఆధ్వర్యంలో టీడీపీలో చేరాయి.అలాగే శ్రీకాకుళంలోని గూనపాలెంలో కొర్ను ప్రతాప్ ఆధ్వర్యంలో సూపర్‌సిక్స్‌పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా కూటమి విజయాన్ని ఆపలేరని గొండు శంకర్ తెలిపారు. కార్యక్రమంలో కోరాడ హరగోపాల్ జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి కోరాడ సర్వేశ్వరరావు, బీజేపీ నాయకులు పైడి వేణుగోపాల్ పాల్గొన్నారు.


కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న గొండు శంకర్

కవిటిలో ప్రత్యేక పూజలు

కవిటి: కవిటిలో అయ్యప్ప స్వామి భక్తులు అయ్యప్ప విషు మహోత్సవం ఆదివారం నిర్వహించారు. అగ్నికుల క్షత్రియ సంఘ భవనంలో స్వామి వారికి ప్రత్యేకపూజలు చేసి భజన కాలక్షేపాన్ని చేపట్టారు. ● శ్రీకాకుళం కల్చరల్: బలగలోని స్వామి అయ్యప్పఆలయంలో భక్తి శ్రద్ధలతో అయ్యప్పస్వామికి విస్సా ఉత్సవాలు నిర్వహించారు.ఆలయ అర్చకులు దేవరకొండ శంకరనారాయణ శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి అలంకరించారు.

ఘనంగా మేష సంక్రమణ మహోత్సవం


కవిటిలో కుంకుమార్చనలు చేస్తున్న మహిళలు

కవిటి:మండలంలో పలు ఆలయాల్లో ఆదివారం మేష సంక్రమణ మహోత్సవాలను నిర్వహించారు.కవిటిలోని చింతామణి అమ్మవారిఆలయంలో వేకువజామున అభిషేకాలు,500 మంది మహిళలతో కుంకుమార్చనలు చేశారు. ఉషోదయ యువజన సంఘ సభ్యులు, గ్రామస్థుల సహకారంతో శాఖకు చెందిన పండితుడు వెంకటహరీష్‌శర్మ,ప్రశాంత్‌పాడి బృందంతో నిర్వహించారు. కుసుంపురం, మాణిక్యపురం, బల్లిపుట్టుగ, ముత్యాలపేట గ్రామదేవత ఆలయాల్లో పూజలతో పాటు కుంకుమపూజలు చేవారు. ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బి.అశోక్, జడ్పీ చైర్‌పర్సన్ పి.విజయలు పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

●ఇచ్ఛాపురం:ఇచ్ఛాపురంలోని స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో మేష సంక్రమణం పూజలు జరిగాయి. ఆదివారం వేకువజాము నుంచే అమ్మవారికి సింధూర మర్దన,అలంకరణ అనంతరం పూజలు నిర్వహించారు. మధ్యాహ్నాం అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ● కంచిలి: కంచిలిలోని కంచమ్మతల్లి ఆలయంలో మేష సక్రమణం పూజలు జరిపారు.

అగ్నిమాపక వారోత్సవాలు

సోంపేట:సోంపేటలో అగ్నిమాపక వారోత్సవాలను కంచిలి ఎంఈవో ఎస్ఎస్ ప్రసాద్ ఆదివారం ప్రారంభించారు.ఈసందర్భంగా అసువులు బాసిన అమర వీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి స్టేషన్‌అధికారి డి.భాస్కరరావు, సిబ్బంది కె.భాస్కర్, ఎస్. సింహాచలం,పి.రాంభద్రరావు, రమణ పాల్గొన్నారు.

ముగిసిన టెక్‌ఫెస్ట్

ఎచ్చెర్ల:ఆర్జీయూకేటీ శ్రీకాకుళం క్యాంపస్‌లో మూడు రోజులుగా నిర్వహిస్తున్న టెక్‌ఫెస్ట్ ఆదివారంతో ముగిసింది.ఈ సందర్భంగా క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కేవీజీడీ బాలాజీ మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మకత వెలికితేసేలా ఫెస్ట్ నిర్వహించామని తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లోని వివిధ కళాశాలల నుంచి 90 ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారని చెప్పారు. 20 మంది విద్యార్థులకు వివిధ పరిశ్రమల్లో ఇంటర్న్‌షిప్ అవకాశం వచ్చిందని తెలిపారు.ఐఐటీ (తిరుపతి) ప్రొఫెసర్ విజయకుమార్ ప్రస్తుత మార్కెట్లో ఉన్న ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకోవడం, సాంకేతిక కోర్సుల ప్రయోజనాన్ని వివరించారు.ఉత్తమప్రాజెక్టులుగా ఎంపికైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏవో ముని రామకృష్ణ, డీన్ కొర్ల మోహనకృష్ణ చౌదరి, ఫైనాన్స్ ఆఫీసర్ అసిరినాయుడు, వెల్ఫేర్ డీన్ రవి, ఫెస్ట్ కన్వీనర్ వాసు, కోకన్వీనర్ దిలీప్‌కుమార్, పీఆర్వో మామిడి షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎంపురంలో రక్తదాన శిబిరం

ఎచ్చెర్ల: మండలంలోని ఎస్ఎంపురంలో అంబేడ్కర్ జయంతి పురస్కరించుకుని ఆదివారం స్థానిక జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సొసైటీ సౌజన్యంతో రక్తదానశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 37 మంది రక్తదాతలకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలోవిశ్రాంత జేసీ పి.రజనీకాంతరావు, జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి చైతన్యకుమార్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు గొంటి నర్సింగరావు, మాజీ సర్పంచ్ అలికాన భాస్కరరావు పాల్గొన్నారు.

కవితా సంకలనం ఆవిష్కరణ

శ్రీకాకుళం కల్చరల్:శ్రీకాకుళంలోని కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం తపస్వి మనోహర్ సహాయ సంపాదకురాలు బలివాడ తేజశ్విని, ఈవేమన కవితా నిలయం అధ్యక్షుడు ఎస్.మహమ్మద్ రఫీ (ఈ వేమన) ఆధ్వర్యంలో కళింగాంధ్ర కవితా సంకలనం ఆవిష్కరించారు. కార్యక్రమంలో నారం శెట్టి ఉమామ హేశ్వరరావు, సురంగి మోహనరావు పాల్గొన్నారు.

సూపర్‌సిక్స్ పథకాలపై ప్రచారం

కంచిలి:మండలంలోని పురుషోత్తపురం పంచాయతీలోని పురుషోత్తపురం, గెద్దలపాడు, ఆర్.గెద్దలపాడు, బురదపాడుల్లో ఆదివారం ఇంటింటికి వెళ్లి సూపర్‌సిక్స్ పథకాలపై ప్రచారంచేశారు.కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి రాజు, టీడీపీ మండలాధ్యక్షుడు కురయ్య,పైల పురుషోత్తం రెడ్డి, పైల మన్మథ రావు, రామారావు, సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

●కవిటి: రాజపురంలో ఎమ్మెల్యే అశోక్ సతీమణి నీలోత్పల ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీమండలాధ్యక్షుడు మణిచంద్ర ప్రకాష్, బి.రమేష్, పి.కృష్ణారావు,ఎస్.వెంకటరమణ, పి.సంతోష్, హేమాచలం, మోహనరావు, ఎం.కుమారి పాల్గొన్నారు.

●జి.సిగడాం:వీఆర్‌పేట, నాగులవలస, పాతపెంటల్లోటీడీపీ మండలాధ్యక్షుడు కుమరాపు రవికుమార్, నాయకుడు టంకాల మౌళీశ్వరరావుప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు నక్క మురళి, పడాల అప్పన్న మాష్టారు, సిగటాపు గోవిందరావు, పడాల తవుడమ్మ, చీమల శ్రీనివాసరావు, శ్యామలరావు పాల్గొన్నారు.

●రణస్థలం: కమలం, సైకిల్ గుర్తులపై ఓటు వేసి నడుకుదిటి ఈశ్వరరావు, కలిశెట్టి అప్పలనాయుడులను గెలిపించాలని ఎచ్చెర్ల ఎన్డీఏ కూటమి అభ్యర్థి నడుకుదిటి ఈశ్వరరావు భార్య రజిని కోరారు. జేఆర్‌పురం పంచాయతీ పరిధిలో ఆమె పర్యటించారు. కార్యక్రమంలో డీజీఎం శ్రీనివాసరావు, కొప్పిశెట్టి లక్ష్మణ రావు, దన్నాన మహేష్, దన్నాన లక్ష్మణరావు, డీజీఎం కిషోర్, జోగురాజు మౌళి పాల్గొన్నారు.

●గార:బోరవానిపేటలో కూటమి శ్రీకాకుళం నియోజకవర్గ అభ్యర్థి గొండు శంకర్‌ను గెలిపించాలని ఆయన భార్య స్వాతి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పీస వేంకటరమణమూర్తి, గుండ బాస్కరరావు, బడగల వేంకట అప్పారావు, కె.ఆదినారాయణ, బోర వాసుదేవరావు పాల్గొన్నారు.

●ఆమదాలవలసమునిసిపాలిటీలోని రెండో వార్డు కృష్ణాపురంలో ఇంటింటికి వెళ్లి సూపర్‌సిక్స్ పథకాలపై వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కూన భానోజీరావు, కూన అప్పలనాయుడు, గురుగు బిల్లి నారాయణరావు, నారాయణమూర్తి పాల్గొన్నారు.

●పొందూరుమండలంలోని వీఆర్‌గూడెంలో ఆమదాలవలస నియోజకవర్గ టీడీపీఅభ్యర్థి కూన రవికుమార్ భార్య ప్రమీల చేపట్టిన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు రామ్మోహన్, నాయకులు సువ్వారి మధు, కె.సత్యనా రాయణ, ఎ.రాము, ఎస్.శ్రీరంగనాయకులు, బి.శంకర భాస్కర్, వండాన మురళి పాల్గొన్నారు